అభివృద్ధి బాటలో పలాస



పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని జీడిపిక్క కూడలి

- విద్య, వైద్యం, వాణిజ్య రంగాల్లో దినదినాభివృద్ధి
- కొలువుదీరుతున్న కార్పొరేట్ సంస్థలు

కాశీబుగ్గ: సిక్కోలు కార్పొరేట్ కళ సంతరించుకుంది. విద్య, వైద్యం, వ్యాపారం.. ఇలా ప్రతి రంగంలోనూ పలాస, ఇచ్ఛాపురం పట్టణాలు ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయి. ఒకప్పుడు హోల్‌సేల్‌గా కొనుగోలు చేయాలన్నా.. నాణ్యమైన వస్తువులు కావాలన్నా పొరుగునున్న విజయనగరమో.. విశాఖపట్నమో వెళ్లాల్సి వచ్చేది. కానీ, గత ఐదేళ్లలో విపరీతమైన మార్పులొచ్చాయి. పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ వచ్చాయి. కార్పొరేట్ వాణిజ్య సంస్థలు ఇక్కడ తమ బ్రాంచ్‌ల్ని ఏర్పాటు చేశాయి. వస్త్ర దుకాణాల దగ్గరి నుంచి జ్యూయలరీ వరకు ఈ పట్టణాలన్నీ పెద్ద మార్కెట్‌గా ఇప్పుడు తయారయ్యాయి. ట్రెండ్‌కు తగ్గట్టుగా అవసరమైనవన్నీ ఇక్కడే దొరుకుతున్నాయి.

సకల సౌకార్యాలకు నెలవు..

ఒకప్పుడు పలాస కాశీబుగ్గ అనే రెండు పంచాయతీలు ఇరవై ఏళ్ల క్రితం జంటపట్టణాలుగా మారాయి. అనంతరం జనాభా ప్రాతిపదికన మున్సిపాలిటీగా అవతరించింది. అనతి కాలంలో జిల్లా కేంద్రం శ్రీకాకుళంతో పోటీపడే పట్టణంగా మారింది. విద్యారంగంలో అనేక విద్యాసంస్థలు వేల సంఖ్యలో విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తూ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారైంది. పలాస పరిసర ప్రాంతాలలో నాలుగు వందలకు పైగా జీడి పరిశ్రమలు ఉండటంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు ఇరవైవేల మందికి ఉపాధి లభిస్తోంది. జంట పట్టణాలలో పెద్ద పెద్ద వస్త్ర దుకాణాలు, కార్పొరేట్ షాపింగ్ మాల్స్, బంగారం దుకాణాలు, బహుళజాతి కంపెనీలకు చెందిన నిత్యావసర సరుకుల మార్టులు అధిక మొత్తంలో వెలిశాయి. పలాస నుంచి కాశీబుగ్గ రోడ్డు విస్తరణ జరిగాక వ్యాపారాలకు అనువుగా మారాయి. జంట పట్టణాలలో అన్ని రకాల సౌకర్యాలు లభిస్తుండటంతో పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున విచ్చేస్తున్నారు.

ఉత్తమ విద్యకు చిరునామా కె.నారాయణ..

కాశీబుగ్గ: విద్యకు కొత్త అర్థాన్ని ఇస్తూ విద్యార్థుల జీవితాలకు కొత్త దిశను ఇచ్చే ప్రయాణంలో మందస మండలం కుంటికోట గ్రామంలో ఉన్న కె.నారాయణ హైస్కూల్ మార్గదర్శకంగా నిలుస్తోంది. 30 ఏళ్లుగా విద్యారంగంలో విశేష సేవలందిస్తోంది. అత్యుత్తమ హాస్టల్ వసతి కలిగి, నాణ్యమైన విద్యనందిస్తోంది. పోటీప్రపంచానికి దీటుగా పూర్తిస్థాయి కోడింగ్ క్లాసెస్, కరికులమ్ కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పిస్తూ విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపుతోంది. పాఠశాల కేవలం చదువు నేర్పే స్థలం మాత్రమే కాదని.. భవిష్యత్ నాయకులను, విజేతలను తీర్చిదిద్దే పునాదిలాంటి సంస్థ తమదని నిర్వాహకులు చెబుతున్నారు. విద్యార్థులను కేవలం పాఠశాల తరగతి గదులకే పరిమితం చేయకుండా ప్రతిఒక్కరిలోనూ ఆత్మ విశ్వాసాన్ని రేకెత్తించేలా బోధన సాగిస్తున్నారు. విద్యార్థుల అభ్యసనా స్థాయికి అనుగుణంగా బోధిస్తూ వారిలో ఆలోచనా శక్తిని పెంపొందించి నాయకత్వం లక్షణాలను మెరుగు పరచడానికి కృషి చేస్తున్నారు. మీ బిడ్డల సురక్షిత భవిష్యత్తుకు తొలి అడుగుగా తమ పాఠశాలలో చేర్పించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

'వివేకానంద- భారతి'లో ఉత్తమ విద్య



వజ్రపుకొత్తూరు: పూండి ఉద్దానం ప్రాంతంలో 1989 నుంచి వివేకానంద- భారతి విద్యా సంస్థలు నాణ్యమైన విద్యనందిస్తున్నాయి. వజ్రపుకొత్తూరు మండలంలో మెట్టమొదటి ప్రైవేటు పాఠశాలగా గుర్తింపు పొందింది. ఇప్పటివరకు ఎంతో మంది వైద్యులు, ఉపాధ్యాయులు, ఉన్నత ఉద్యోగులను సమాజానికి అందించాం. చక్కటి క్రమశిక్షణ, సువిశాలమైన తరగతి గదులు మా ప్రత్యేకం. ఇటీవల హుకుంపేట, కణితివూరు, పీఎంపురం, మద్దిలి వానిపేట, యువతరం సేవా సమితి నిర్వహించి క్విజ్ పోటీల్లో మా విద్యార్థులే విజేతలుగా నిలిచారు. 2023-24లో పదో తరగతి ఫలితాల్లో నందిగాం, వజ్రపుకొత్తూరు మండలాల్లోనే అత్యధిక మార్కులు సాధించాం. బస్సు సౌకర్యంతో పాటు ఒలంపియాడ్ కరిక్యులమ్‌తో విద్యా బోధన సాగిస్తున్నాం. యువతకు స్ఫూర్తి దాతగా నిలిచిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం పాఠశాల ఆవరణలో విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి మెట్ట రామారావు చేతుల మీదుగా వివేకానందుడి విగ్రహాన్ని ఆవిష్కరిస్తాం.

– **పేరాడ సోమేశ్వరరావు**, డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్, వివేకానంద-భారతి విద్యాసంస్థలు, పూండి-గోవిందపురం

దంతాలపై శ్రద్ధ అవసరం



కాశీబుగ్గ: ప్రతి ఒక్కరూ దంతాలను జాగ్రత్తగా చూసుకోవాలి. దంత సమస్యలు మూడు రకాలు. మొదటిగా పన్ను పుచ్చిపోయి నొప్పి, వాపు మొదలవుతుంది. రెండవది పళ్లు, చిగుళ్ల సమస్యలు. మూడవది నోటిలో ఇతర భాగాలు, నాలుక, లాలాజల గ్రంథులు, అంగుడు క్యాన్సర్ కనతలు మొదలైనవి. వీటన్నింటిపైనా శ్రద్ధ వహించాలి. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. రోజుకు రెండు సార్లు బ్రష్ చేయడంతో పాటు తగినంత నీరు తాగాలి. మద్యపానం, ధూమపానం, గుట్కా, ఖైని వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలి. ఆరు నెలలకోసారి దంత వైద్యుడిని కలిసి చెకప్ చేసుకోవాలి.

– **డాక్టర్ మెట్ట లక్ష్మీనారాయణ**, మిస్టర్ డెంటిస్ట్ ఇంటర్నేషనల్ ఆస్పత్రి, కాశీబుగ్గ

సంతాన లేమికి సరైన వైద్యం 'సాయిశ్రీనివాస'



కాశీబుగ్గ: సంతాన లేమి సమస్యతో ఎంతోమంది దంపతులు నిరాశలో ఉన్నారు. అటువంటి వారికి సంతాన భాగ్యాన్ని ప్రసాదించేందుకు పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని సాయి శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులో ఉంది. జీవనశైలి మార్పులు, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి కారణంగా సంతానం లేమి సమస్య పెరుగుతుంది. ఇలాంటి వారికి ఇంట్రా యుటరైన్ ఇన్సెమినేషన్ (ఐయుఐ)ని సూచిస్తాం. అందులో విఫలమైతే చివరగా ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్)ను సూచిస్తాం. వైద్యుల సూచనలు పాటిస్తూ పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలి. ఐవీఎఫ్ చికిత్స సమయంలో ప్రశాంతంగా ఉంటే సక్సెస్ రేట్ పెరుగుతుంది. ఈ సమయంలో ధ్యానం చేస్తే ఒత్తిడి తగ్గుతుంది. వ్యాయామం తప్పనిసరి. రోజుకు కనీసం 8 నుంచి 9గంటల ప్రశాంతంగా నిద్ర పోవాలి.

– **డాక్టర్ ఎం.వి.జ్యోత్స్న**, లాప్రోస్కోపీ గైనకాలజిస్ట్, సాయి శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, కాశీబుగ్గ

ఎలక్ట్రికల్ వ్యాపారంలో 'ప్రిన్స్'..



కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలతో పాటు పరిసర ప్రాంతాలలో ఎలక్ట్రికల్ వ్యాపారంలో ప్రిన్స్ షాపు నెంబర్‌వన్‌గా నిలుస్తోంది. పలాస ముత్యాలమ్మ కోనేరు ఎదురుగా ఉన్న మా దుకాణంలో సుప్రీమ్, విన్‌లాక్స్, ఆశీర్వాద్, ఆస్ట్రాల్, సీపీవీసీ పైపులు, వాటర్ ట్యాంక్‌లు వివిధ రకాల మోడల్స్‌లో లభిస్తున్నాయి. గోల్డ్ మెడల్, ఎంజీ, లెగార్డు, పోలీకాప్, ఫినోలాక్స్, ఆర్ఆర్ వంటి ప్రముఖ కంపెనీలకు చెందిన అన్ని రకాల ఎలక్ట్రికల్ వస్తువులు, వైర్లు, కేబుల్‌లు అందుబాటు ధరలకే దొరుకుతున్నాయి.

– **తరుణ్ చౌదరి**, ప్రిన్స్ ఎలక్ట్రికల్స్ అండ్ శానిటరీ, పలాస

కేజీ టు డిగ్రీ కేరాఫ్ 'సాయి వినీత్'



వజ్రపుకొత్తూరు: సాయివినీత్ విద్యా సంస్థలు పూండి ఉద్దానం ప్రాంతానికి తలమానికంగా నిలుస్తున్నా యి. అత్యాధునిక భవన సముదాయం, కేజీ నుంచి గ్రాడ్యుయేషన్ వరకు ఇక్కడే చదివేలా అత్యాధునిక వసతులు కల్పించాం. ఉద్దానం ప్రాంతంలో మహిళల అక్షరాశ్యత శాతం పెంచడానికి చాపర మాధవరావు ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో ప్రారంభించిన మా విద్యసంస్థల్లో నిరుపేద విద్యార్థులకు అతి తక్కు ఫీజుకే ఉన్నతమైన విద్యనందిస్తున్నాం. ఎటువంటి కాలుష్యం లేని ప్రశాంత వాతావరణంలో అత్యుత్తమ నైపుణ్యం కలిగి ఉపాధ్యాయ, అధ్యాపక బృందంలో బోధన సాగిస్తున్నాం. విద్యార్థుల చదువపై మేనేజ్‌మెంట్ నిరంతరం పర్యవేక్షణ సాగిస్తుంది. బాల, బాలికలకు వేరు వేరుగా వసతి సదుపాయం, నాణ్యమైన ఆహారం, మినరల్ వాటర్ సౌకర్యాలు కల్పిస్తున్నాం. నవోదయ, ఐఐటీ, నీట్, ఎంసెట్ ఫౌండేషన్ కోర్సుల్లో శిక్షణ కూడా ఇస్తున్నాం. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ యోగా వ్యాయామంలో శిక్షణ ఇప్పిస్తున్నాం.

– **డాక్టర్ చాపర కోదండరావు, డాక్టర్ కె.లీల**, సాయివినీత్ విద్యా సంస్థలు, పూండి

ప్రజల్లోకి ప్రభుత్వ వైఫల్యాలు



తిలక్‌ను సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ నాయకులు

టెక్కలి: ఆరు నెలల కూటమి పాలన ఘోరంగా ఉందని.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్తామని వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ నాయకులు అన్నెపు రామారావు, కురమాన బాలకృష్ణ, నక్క భీమారావు, బొడ్డు వెంకటరమణ, సత్తారు సత్యం, పొన్నాన మోహనరావు తదితరులు వెల్లడించారు. ఇటీవల జిల్లా కమిటీ నియామకంలో టెక్కలి నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులను వివిధ హోదాల్లో స్థానం కల్పించడం పట్ల శనివారం టెక్కలి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ కూటమి నాయకులు సూపర్ సిక్స్ హామీల విషయంలో ప్రజల్ని ఘోరంగా మోసం చేశారని గుర్తు చేశారు. ఇటువంటి వైఫల్యాలను ప్రజల ముంగిటకు తీసుకువెళ్లి వైఎస్సార్ సీపీపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచుతామని తెలిపారు. నియోజకవర్గ ఇన్‌చార్జి తిలక్ సూచనల మేరకు జిల్లా కమిటీలో స్థానం కల్పించేందుకు కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, జిల్లా నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తి, కోటబొమ్మాళి జెడ్పీటీసీ దుబ్బ వెంకట్రావు, నాయకులు పి.వెంకట్రావు, డి.కామన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కమిటీ నియామకంపై హర్షం

టెక్కలి: వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీలో టెక్కలి నియోజకవర్గ నాయకులకు వివిధ హోదాల్లో స్థానం కల్పించడం పట్ల కోటబొమ్మాళి ఎంపీపీ రోణంకి ఉమా మల్లయ్య, కోటబొమ్మాళి జెడ్పీటీసీ డి.వెంకట్రావు, కళింగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సంపతి రావు హేమసుందరరాజు, సీనియర్ నాయకుడు పి.వెంకటరావు తదితరులు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా కమిటీలో టెక్కలి నియోజకవర్గం నాయకులకు సముచిత స్థానం కల్పించడం పట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యం



పూడి నేతాజీ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి

కవిటి: వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ అధికార ప్రతినిధిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనను నియమించడం పట్ల కవిటి మండల వైస్ ఎంపీపీ పూడి నేతాజీ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నాయకత్వానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, జెడ్పీ చైర్‌పర్సన్, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నెరవేర్చి క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తానని తెలిపారు.

పార్టీ అభివృద్ధికి కృషి



రాంపత్ని చిట్టిబాబు

కంచిలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో ఉపాధ్యక్షునిగా ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చెందిన రాంపత్ని చిట్టిబాబుకు పార్టీ అధిష్టానం చక్కగా గుర్తింపు నిచ్చింది. పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న చిట్టిబాబు కృషికి మెచ్చి స్థానిక నాయకత్వంతో సమన్వయంగా పనిచేయడంతో ఇచ్ఛాపురం మండల పార్టీ కార్యదర్శిగా 2013లో, బూత్ మేనేజర్‌గా 2018లో, మండల జేసీఎస్ కన్వీనర్ 2024లో నియమితులయ్యారు. తాజాగా జిల్లా పార్టీ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఇందుకుగాను జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయి రాజ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చి పార్టీ అభివృద్ధికి పాటు పడతానని చిట్టిబాబు శనివారం పేర్కొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలి

టెక్కలి: గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎంతో మందికి ఆసరాగా నిలిచిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వంలో పూర్తిగా నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

పేద, సామాన్య వర్గాలకు వైద్య సేవల విషయంలో ఎంతో అండగా ఉన్న ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని దువ్వాడ డిమాండ్ చేశారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

సోంపేట: క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. బారువ గ్రామంలో పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్తరాంధ్ర స్థాయి కబడ్డీ పోటీలను ఎమ్మెల్సీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థి సంఘానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం జరిగిన పోటీల్లో క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, సర్పంచ్ యర్ర రజని, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, పూర్వవిద్యార్థి సంఘ ప్రతినిధులు ధర్మారావు, సత్యం, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



చిదంబరం కుటుంబ సభ్యులను పరామర్శించిన పిరియా విజయ

ఇచ్ఛాపురం: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పురపాలక సంఘంలోని 22వ వార్డు బలరాంపేటకు చెందిన యు.వంశీ, ధర్మవరపు చిదంబరం మృతి చెందడంతో వారి కుటుంబాలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ శనివారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో కాళ్ల సత్యం, 10వ వార్డు కౌన్సిలర్ పి.తేజేశ్వరరావు, కాళ్ల మదన్ కుమార్ పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత ప్రచారం



ఆటోలో ప్రచారం చేస్తున్న పోలీసులు

టెక్కలి రూరల్: సంక్రాంతి పండుగకు దూరప్రాంతాలకు వెళ్లే వారు చోరీలపై అప్రమత్తంగా ఉండాలని టెక్కలి సీఐ ఎ.విజయ్ కుమార్ అన్నారు. శనివారం టెక్కలి పరిధిలోని పలు గ్రామాల్లో ఆటోతో ప్రచారం ప్రారంభించారు. విలువైన వస్తువులు తమ వెంట తీసుకువెళ్లాలని సూచించారు. బెల్ట్ షాపులు, కోడిపందేలు, పేకాట, లాటరీలు ఆడించరాదన్నారు.

నేత్రపర్వంగా గోదాదేవి నిశ్చితార్థ ఉత్సవం



సారెను శోభాయాత్రగా ఆలయానికి తీసుకువస్తున్న మహిళలు



గోదాదేవి,శ్రీకృష్ణుని వేషధారణలో బాలబాలికలు



సారె

కవిటి: నెలరోజులుగా జరుగుతున్న ధనుర్మాస దీక్షలలో భాగంగా గోదారంగనాథుల కల్యాణోత్సవానికి కవిటి పట్టాభిరామాలయంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. శనివారం గోదాదేవి కల్యాణ వేడుకలో ప్రధానం క్రతువును ఆలయ అనువంశిక అర్చకులు కందాళ పద్మానాభయోగానందస్వామి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కొట్నం దంపు ఉత్సవాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రంగనాధునితో కల్యాణానికి గోదాదేవిని పెండ్లికూతురుగా చేసి ఆమేరకు పట్టువస్త్రాలు,సారె,చీరలు,పండ్లు తదితర సామగ్రితో పెద్ద సంఖ్యలో మమహిళలు శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాదేవి,శ్రీకృష్ణుని వేషధారణలో బాలబాలికలు అలరించారు.



కొట్నందంపు ఉత్సవంలో మహిళలు

ఘనంగా సంక్రాంతి సంబరాలు



భోగి మంట వద్ద విద్యార్థినులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలోని ప్రజ్ఞ కళాశాలలో శనివారం సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు భోగిమంట చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. కాశీబుగ్గకు చెందిన మేధ పాఠశాలలో లెక్కల సూత్రాలతో కూడిన ముగ్గులు ఆకట్టుకున్నాయి.

సంక్రాంతి శోభ



ఆలయంలో చిన్నారులు

ఇచ్ఛాపురం: పురపాలక సంఘం పరిధిలోని గిలాయి వీధిలో వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి హరిదాసు, వెంకటేశ్వర స్వామి, గోదాదేవి వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా స్వామిని దర్శించుకున్నారు.



సంప్రదాయ వస్త్రధారణలో చిన్నారులు

ప్రతిభా పరీక్షలో సొండిపూడి విద్యార్థుల ప్రతిభ



బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

కాశీబుగ్గ: మందస మండలం నారాయణపురం హైస్కూల్లో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి గ్రూప్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో సొండిపూడి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బాడ శ్రీజ, మట్ట హర్ష, జె.నిహారిక, వై.రూప్‌కుమార్‌లు ద్వితీయ స్థానం సాధించి సత్తాచాటుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం సుందర్ సాల్మన్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ముందు సంక్రాంతి కానుకగా గొప్ప విజయాన్ని అందించిన విద్యార్థులను అభినందించారు.

గోశాల ప్రారంభం



గోశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిరీష

వజ్రపుకొత్తూరు: పాడి రైతుల కోసం సిద్ధం చేసిన గోశాలలను సద్వినియోగం చేసుకోవాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శనివారం సైనూరులో రూ.1.15 లక్షలతో నూతనంగా నిర్మించిన గోశాలను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎ.రఘుపతిరావు, యోగేశ్వరరావు, పాడి రైతు బి.దుర్గారావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కామేశ్వరరావు, పి.ఈశ్వరరావు, గోవింద పాపారావు, కర్ని రమణ, దున్న షణ్ముఖరావు, చింత నారాయణయమూర్తి పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న డాక్టర్ రాజేంద్రప్రసాద్

సోంపేట : బీసీ వెల్ఫేర్ అసోసియేషన్, ఉత్తరాంధ్ర జిల్లాల లీగల్ సెల్ సంయుక్తంగా రూపొందించిన డైరీని సోంపేటలో సామాజిక ఆసుపత్రి విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ శనివారం ఆవిష్కరించారు. బీసీ వెల్ఫేర్ సంఘం చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, పేదల సంక్షేమానికి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు, అధ్యాపకులు పొదర అరుణ్‌కుమార్, న్యాయవాది బి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు, సొసైటీ సభ్యులు

వజ్రపుకొత్తూరు: మండలంలోని ఉద్దానం గోపినాథపురంలో శనివారం ఉద్దానం హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 220 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం 70 మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు కొయ్యల చంటి, ఎ.గిరి, ఎస్.శాంతి, కె.కమల తదితరులు పాల్గొన్నారు.

ముమ్మర తనిఖీలు

ఇచ్ఛాపురం: పండుగ నేపథ్యంలో మత్తు పదార్థాల అక్రమ రవాణా కట్టడికి ఇచ్ఛాపురం పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్, షాపింగ్ కాంప్లెక్సులలో శనివారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు కనిపెట్టేందుకు కెనైన్ నార్కోటిక్ డాగ్‌తో సీఐ మీసాల చిన్నంనాయుడు, సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. అనుమానితుల సమాచారం తెలిస్తే తమకు వెంటనే తెలియజేయాలని కోరారు. తనిఖీల్లో రూరల్ ఎస్సై శ్రీనివాసరావు, పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాండ్ హబ్‌గా శ్రీకాకుళం

సాక్షి ప్రతినిధి,శ్రీకాకుళం: శ్రీకాకుళం నగరంలోని పాలకొండ రోడ్డు, జీటీ రోడ్డు, సూర్యమహల్ నుంచి పెదపాడు వరకు షాపింగ్ మాల్స్, కార్పొరేట్ దుకాణాలతో ప్రత్యేకతను సంతరించుకుంది. హోటల్ రంగమైతే చెప్పక్కర్లేదు. ఇక్కడ దొరికిన రుచులు మరెక్కడా లేని విధంగా ప్రత్యేక డిషులు అందుబాటులోకి వచ్చాయి. మెట్రో నగరాల్లో మాత్రమే లభించే అత్యాధునిక, టెక్నాలజీతో కూడిన వాహనాలు ఇప్పుడిక్కడ దొరుకుతున్నాయి. విద్యా పరంగా సిక్కోలు కీర్తి పతాకం ఉవ్వెత్తున ఎగురుతోంది. నగరంలోని డే అండ్ నైట్, రైతుబజారు రోడ్ ఆస్పత్రులకే కేరాఫ్ అడ్రస్‌గా మారింది. సాధారణ జబ్బు నుంచి కేన్సర్ వరకు ఇక్కడే వైద్యం దొరుకుతోంది.

పెద్ద ఎత్తున వ్యాపారం..

నగరంలోని పాలకొండ రోడ్డు, జీటీ రోడ్డు, సూర్యమహల్ నుంచి పెదపాడు వరకు షాపింగ్ మాల్స్, కార్పొరేట్ దుకాణాలతో ప్రత్యేకతను సంతరించుకుంది. హోటల్ రంగమైతే చెప్పక్కర్లేదు. ఇక్కడ దొరికిన రుచులు మరెక్కడా లేని విధంగా ప్రత్యేక డిషులు అందుబాటులోకి వచ్చాయి. మెట్రో నగరాల్లో మాత్రమే లభించే అత్యాధునిక, టెక్నాలజీతో కూడిన వాహనాలు ఇప్పుడిక్కడ దొరుకుతున్నాయి. విద్యా పరంగా సిక్కోలు కీర్తి పతాకం ఉవ్వెత్తున ఎగురుతోంది. పరీక్ష ఏదైనా మన పిల్లలు టాప్ ర్యాంకులు సాధిస్తున్నారు. సివిల్స్ నుంచి ఎంసెట్ వరకు, ఐఐటీ/ నీట్ నుంచి పాలిసెట్ వరకు అన్ని రకాల పరీక్షల్లోనూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఐఐటీ, నీట్‌లో సీట్లు పొందుతున్న జిల్లాగా ప్రత్యేక గుర్తింపు పొందింది. దీనికి అంతటికీ విద్యపై ఈ ప్రాంతంకు మక్కువ ఒక కారణమైతే, అందుకు పునాది వేసే విద్యా సంస్థలు ఇక్కడ ఉండటమే కారణం. రాష్ట్రంలో ఎక్కడికైనా చదువుకోవడానికి వెళ్లితే...శ్రీకాకుళం నుంచి వచ్చారని చెబితే చాలు మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఒకప్పుడు దీర్ఘకాలిక అనారోగ్య సమస్య వస్తే విశాఖపట్నం, హైదరాబాద్ వెళ్లాల్సి వచ్చేది. అక్కడికి వెళ్లి చేసుకునే వైద్యం ఇక్కడే అందుబాటులోకి వచ్చింది. నగరంలోని డే అండ్ నైట్, రైతుబజారు రోడ్ ఆస్పత్రులకే కేరాఫ్ అడ్రస్‌గా మారింది. సాధారణ జబ్బు నుంచి కేన్సర్ వరకు ఇక్కడే వైద్యం దొరుకుతోంది. పక్కనున్న ఒడిశా జిల్లాలతో పాటు పొరుగునున్న విజయనగరం జిల్లాలో కూడా లేని స్పెషలిస్టులు ఇక్కడున్నారు. సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయి. పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులు ఇక్కడ ఏర్పాటు అయ్యాయి. చెప్పాలంటే శ్రీకాకుళం నగరం మెడికల్ హబ్‌గా తయారైంది.


శ్రీకాకుళం నాగావళినదిలో బుద్ధుని విగ్రహం

ఒత్తిడితో అనర్థం..

శీతాకాలంలో మంచు ఎక్కువగా ఉండటం వల్ల చిన్న పిల్లల్లో దగ్గు, ఆయాసం ఎక్కువగా వస్తున్నాయి. అంటు వ్యాధులు ప్రబలుతున్నాయి. యువతకు గుండె సమస్యలు వస్తున్నాయి. వీటిపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఒత్తిడికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

–డాక్టర్ బొడ్డేపల్లి సురేష్‌కుమార్,
సన్‌రైజ్ ఆస్పత్రి అధినేత

గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతిభ..

ఇటీవల జరిగిన సైన్స్ ఫెయిర్‌లో గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. 269 అంశాలపై నమూనాలు ప్రదర్శించారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే కాకుండా జాతీయ స్థాయి పరీక్షలైన ఐఐటీ, నీట్ పరీక్షలకు సిద్ధం చేసేలా, మారుతున్న విద్యా ప్రణాళికలకు అనుగుణంగా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో డే అండ్ రెసిడెన్సియల్ కళాశాలలను ప్రారంభించిస్తున్నట్టు స్కూల్ అధినేత కెమిస్ట్రీ ప్రసాద్ తెలిపారు.

సోలార్ విద్యుత్ సేవలు..

ప్రతి ఇంటికి రూ.78 వేల సబ్సిడీతో సోలార్ ద్వారా ఉచిత విద్యుత్ అందించేందుకు పీఎం సూర్య ఘర్ యోజన ప్రారంభమైంది. రోజుకి 12యూనిట్లు ఉచితంగా లబ్ధిదారులు వినియోగించుకోవచ్చు. మిగిలిన విద్యుత్‌ను యూనిట్‌కు రూ.2.90చొప్పున గ్రిడ్‌కు విక్రయించుకోవచ్చనని ఆర్‌కే సోలార్ టెక్ సెల్యూషన్ అధినేత పప్పల రమేష్ తెలిపారు. ఇదే జిల్లాలో విరాట్ మోడీ సోలార్ సిటీ సంస్థ కూడా సోలార్ ఉచిత విద్యుత్ సర్వీసు సేవలు అందిస్తూ మంచి పేరు పొందింది.

జయలక్ష్మి సుజుకీలో డిస్కౌంట్లు

సంక్రాంతి సందర్భంగా ప్రతి స్కూటర్ కొనుగోలుపై రూ.3వేల క్యాష్‌బ్యాక్‌తో పాటు ఉచితంగా హెల్మెట్ అందిస్తున్నామని, జిక్సర్ బైక్‌పై 10సంవత్సరాల ఇంజిన్ వారంటీతో పాటు రూ.20 వేల డిస్కౌంట్ ఇస్తున్నట్టు జయలక్ష్మి సుజుకి ఆటోమొబైల్స్ సంస్థ అధినేత అంధవరపు లక్ష్మణరావు తెలిపారు. సీ బుక్ తీసుకుని ఓల్డ్ బైక్ ఎక్ఛేంజ్ చేస్తే రూ.10వేల డిస్కౌంట్ ఇస్తామని చెప్పారు.

తొలి దశలో గుర్తించాలి..



మహారాణిపేట: జీవన శైలిలో వచ్చిన మార్పులు వల్లే క్యాన్సర్ విజృంభిస్తోంది. కాలుష్య ప్రభావం, అలవాట్లు, వ్యసనాలు, జీవన శైలి, ఆహారపు అలవాట్లు, ధూమపానం, మద్యం వల్ల రోజురోజుకూ క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోంది. స్త్రీలలో ఎక్కువగా రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ బాధితులు ఉంటున్నారు. వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన జీవన శైలిమార్పుల ద్వారా క్యాన్సర్‌కు అడ్డుకట్ట వేయవచ్చు. భారత ప్రభుత్వ పథకం ఆయుష్మాన్ భారత్, రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకంతో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారందరికీ క్యాన్సర్ సంరక్షణ అందుతోంది. లంగ్ క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భసంచి ముఖ ద్వార క్యాన్సర్‌ను నయం చేయవచ్చు. తొలి దశలో గుర్తిస్తే ఎలాంటి క్యాన్సర్ అయినా నివారించవచ్చు. క్యాన్సర్ సోకిందని భయపడాల్సిన అవసరం లేదు. సకాలంలో గుర్తించి మందులు వాడి ఎంతో మంది క్యాన్సర్‌ను జయించారు.

– డాక్టర్ బెల్లాల రవిశంకర్, మేనేజింగ్ డైరెక్టర్, ఒమేగా క్యాన్సర్ ఆస్పత్రి

'సాయి స్వర్ణ పేలస్'లో లక్కీ డ్రా..

సంక్రాంతి సందర్భంగా సాయి స్వర్ణ పేలస్, సాయిబాబా పేలస్‌లో జ్యూయలరీ ఆభరణాలు కొనుగోలు చేసే వారికి ఈ నెల 26న లక్కీ డ్రా తీసి, అద్భుతమైన బహుమతులు ఇవ్వనున్నట్టు ఆ సంస్థల అధినేత నానాజీ బ్రదర్స్ చెప్పారు. వెండి రెగ్యులర్ ఆభరణాలను కిలో కొనుగోలు చేస్తే రూ.6వేల తగ్గింపు ఇస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశం జనవరి 20 వరకే వర్తిసుందన్నారు.

నమ్మకమైన 'సృష్టి'..

నమ్మకమైన ధరకు, నాణ్యత గల సరుకులను అందించడంలో సృష్టి డిపార్ట్‌మెంటల్ స్టోర్ వినియోగదారులకు నమ్మకంగా నిలిచిందని సృష్టి హైపర్ స్టోర్స్ అధినేత సతీష్ తెలిపారు.

బొల్లినేని మెడిస్కిల్స్‌లో అడ్మిషన్లు

పారా మెడికల్ డిప్లమో కోర్సుల్లో ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ ఇస్తూ బొల్లినేని మెడీ స్కిల్స్ ద్వారా ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి భవిష్యత్ కల్పించిందని సంస్థ సెంటర్ హెడ్ సీహెచ్ నాగేశ్వరరావు తెలిపారు. బీఎస్సీ పారామెడికల్, నర్సింగ్ 2024–25 సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. జీడీఏ, హెల్త్‌కేర్ బిల్లింగ్ కోర్సులు హైదరాబాద్, విశాఖపట్నంలలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొన్నారు. విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న స్కిల్ డెవలపింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఫుడ్ అండ్ బేవరేజెస్ అసోసియేషన్, ప్రొడక్షన్ మెషీన్ ఆపరేటింగ్ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇస్తామని తెలిపారు.

రెంటికోటలో క్రికెట్ టోర్నీ ప్రారంభం


టోర్నీలో పాల్గొన్న క్రీడాకారులు

కాశీబుగ్గ: క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని రెంటికోట పంచాయతీ సర్పంచ్ సాసనపూరి తిరుమల అన్నారు. సంక్రాంతి సందర్భంగా ఆర్‌పీఎల్ సీజన్–5 టోర్నమెంట్‌ను శనివారం పంచాయతీ సెక్రటరీ సద్గుణ్‌తో కలిసి ప్రారంభించారు. తన వంతుగా క్రీడాకారులకు రూ.పది వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఖగేష్‌దొర, మహేష్ హరియ, సానసపూరి నారాయణరావు, వేణుయాదవ్, ప్రవీణ్ డొక్కర, ఉమాపతి హరియా, ఆనంద్ గుమ్మిడి, మహేష్ దొర, సురేష్‌దొర, ఈశ్వర్ రోత్య, బాలరాజు మంత్ర, శ్రీకాంత్ కుసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రులకు సాయం ప్రశంసనీయం


కృష్ణంరాజును సన్మానిస్తున్న నిర్వాహకులు

కవిటి: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు దాతలు ముందుకురావడం అభినందనీయమని పీఏసీఎస్ మాజీ చైర్మన్ దేవరాజ్ సాహూ అన్నారు. శనివారం మాణిక్యపురం పీహెచ్‌సీలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రూ హ్యాండ్స్ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ నర్తు కృష్ణంరాజు చేసిన ఉదార వితరణ పట్ల గ్రామస్తులు పౌరసన్మానం చేశారు. మాణిక్యపురం పీహెచ్‌సీకి మంచాలు, బెడ్‌లు, స్టాండ్‌ల కొనుగోలుకు కృష్ణంరాజు రూ.లక్ష వితరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితాసాహూ, ఎంపీటీసీ సత్యవతి సాహూ, మాజీ ఎంపీపీ పి.ఎం.తిలక్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఏసుమార్గం అనుసరణీయం


మహాసభలో పాల్గొన్న బాప్టిస్టు చర్చి సంఘాల ప్రతినిధులు

సోంపేట: ఏసు మార్గం అనుసరణీయమని బాప్టిస్ట్ చర్చి ట్రస్ట్ సంఘ సభ్యులు పేర్కొన్నారు. సోంపేట పట్టణంలోని ఆంధ్రా బాప్టిష్టు చర్చిలో పాస్టర్ కొత్తపల్లి అబ్రహం ఆధ్వర్యంలో ఏడు జిల్లాల ఉత్తర సర్కారుల బాప్టిస్టు సంఘాల సంవత్సరిక 70వ మహాసభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ బాప్టిస్టు సంఘాల బలోపేతం కాకుండా ట్రస్టు పరిరక్షించుకోవడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. జనవరి 20, 25వ తేదీల్లో సభలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాప్టిస్టు చర్చిల ప్రతినిధులు ఏడీ కె.జాన్, కె.సుభద్ర, కృష్ణమూర్తి, విలియం కేరి, కె.నాగేశ్వరరావు, కార్నేని తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

వజ్రపుకొత్తూరు: మండలంలోని రెయ్యిపాడు పంచాయతీ తేరపల్లి గ్రామానికి చెందిన భద్రాచలం శనివారం కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగాడు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఆయన్ను కుటుంబ సభ్యులు హుటాహుటిన పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయమై తమకు ఫిర్యాదు అందలేదని వజ్రపుకొత్తూరు పోలీసులు తెలిపారు.